www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 27 మే 2025





విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003




# సరస్వతి.. సదా స్మరామి

4లో

## వైభవంగా ముగిసిన పుష్కరాలు

## భారీగా తరలివచ్చిన భక్తులు

# పేదల సంక్షేమమే ధ్యేయం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- పాలమూరు అభివృద్ధి మా ప్రాధాన్యత
- సంపద సృష్టిస్తాం పేదలకు పంచుతాం
- తెలంగాణ దేశానికే రోల్ మోడల్



3లో



మంచిర్యాలలో ఈ నెల 24 నుంచి 26 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ యూత్ బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన పి. అభినయ 54–57 కేజీ వెయిట్ కేటగిరీ ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా అభినయను కలెక్టర్ అభిలాష సోమవారం తన ఛాంబర్ లో అభినందించారు.

– కలంజ్యోతి, నిర్మల్






# ఆత్మీయం.. అద్భుతం..

- ఘనంగా జెడ్పీహెచ్ఎస్ కొప్పుల 2004–05 ఎస్సెస్సీ బ్యాచ్ స్టూడెంట్స్ గెట్ టు గెదర్
- మధుర స్మృతులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు
- పరకాలలో ఆత్మీయ సమ్మేళనం
- నాటి గురువులకు ఘన సన్మానం..

**కలంజ్యోతి, పరకాల :** ఆత్మీయ పలకరింపులు.. ఆలింగనాలు..ఎన్నో జ్ఞాపకాలు.. చిన్నప్పటి మధుర స్మృతులను నె మరువేసుకున్నారు పూర్వ విద్యార్థులు. శాయంపేట మండలం కొప్పుల గ్రామంలోని శ్రీవిద్యానికేతన్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి టెన్త్ వరకు చదువుకున్న వారంతా ఆదివారం హన్మకొండ జిల్లా పరకా లలోని లలితా కన్వెన్షన్ వేదికగా ఆ త్మీయ వేడుకలో కలుసుకున్నారు. 20...25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చిన్నప్పటి స్నేహితులను కలుసుకో వడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పో యింది. రెండు దశాబ్దాల క్రితం తమ జ్ఞాపకాలు, మధుర స్మృతులు, అనుభవాలనూ, అనుభూతుల నూ కలబోసుకున్నారు. చిలిపి పనులు, అప్పటి ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, ఆనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని, వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కాగా, కార్యక్ర మానికి హాజరైన గురువులపై పూలు చల్లుతూ ఆప్యాయంగా ఆహ్వానం ప లికారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి, పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించా రు. నేడు వారు తమకు చెప్పిన విద్యాబుద్ధుల వల్లే తామంతా ప్రస్తుతం ఇలా ఒక్కో రంగంలో రాణిస్తున్నామని, మీ ఆశీర్వాదాలు, తమ తల్లిదండ్రుల ఆశీస్సుల ఉంటే మరింత రాణించి ఊరికి, మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా ఆఫీస్ అటెండర్ గా పనిచేసిన జహీర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం ఆ కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం చేసి ఆదుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవీందర్ వినయ్ కుమార్, వాసుదేవ్, వేములపల్లి మొగిలి ఆడెపు ఆనంద్, మంద కొమురయ్య, కాడపాక సామెల్, అడిదెల మోహన్ రెడ్డి, కల్లెపు సమ్మయ్య, కొండేటి శ్రీనాథ్ రెడ్డి, తడుక భిక్షపతి, దాసరి ధనుంజయ, తోట కుమారస్వామి, అలువాల రాములు, పల్లెబోయిన రవి, కర్రు రమేష్, ఆకుతోట శంకర్, బొట్ల సాంబ మూర్తి, బొట్ల జంపయ్య తోపాటు అటెండర్ జహీర్, తదితరులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. డీజె పాటలకు అనుగుణంగా స్టెప్పులు వేశారు. రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలిపాక సూర్యప్రకాశ్, తోకల సమ్మిరెడ్డి, ఆకుతోట రాజేందర్, వేములపల్లి రమ, ముప్పు స్వప్న తోపాటు పలువురు పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కనివ్వొద్దు

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల రూరల్ మండలం లోని గుట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమణలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూమి ఆవరణలో ఉన్న భూములను చదును చేసి అన్యాక్రాంతం చేస్తున్నా ఎవరు పట్టించుకోకుండా ఉన్నారని గుట్రాజ్ పల్లె గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసంలో గుట్రాజ్ పల్లె గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి గుట్రాజ్ పల్లె భూములను తప్పకుండా కపడతానని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడడం నా బాధ్యతన్నారు. సర్వేయర్ తో ప్రభుత్వ భూమి హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాస్తానన్నారు.



# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

## కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పేదల సంక్షేమమే ధ్యేయం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణభాస్కర్, కలెక్టర్ బాదావత్ సంతోష్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకు స్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు.

**ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం..**

ఈ సందర్బంగా మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉప కేంద్రాలకు రూ.43కోట్లు అంచనా వ్యయంతో 5 విద్యుత్ ఉప కేంద్రలు నిర్మించినట్లు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల ద్వారా అచ్చంపేట నియోజకవర్గం పదరా, బల్మూరు, లింగాల, వంగూరు, ఉప్పునుంతల మండలాల్లోని ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరునున్నాయని విక్రమార్క తెలిపారు. ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ కరెంట్ ఉత్పత్తిపై, ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేశామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించామని, ఈ ప్రాజెక్టు జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనే డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మూడు నెలలు ఆరు నెలలు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

**పేద ప్రజల అభ్యున్నతికి కృషి..**

ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, అకుంఠిత దీక్షతో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక వనరులను మెరుగుపరిచేందుకు అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ఉచిత సోలార్ విద్యుత్ అందించి, ఆర్థికంగా ప్రయోజనం కల్పించేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు.

**ప్రజా సంక్షేమానికి పెద్దపీట..**

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్రానికి రెండు కళ్ళల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవహరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండి.. ఇందిరా జలవికాసం ఆరంభం మాత్రమే రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం అని తెలిపారు. సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదల కోసం ఖర్చు చేస్తాం అన్నారు.

**అచ్చంపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారం..**

అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ అంతరాయం లేకుండా వ్యవసాయానికి నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో రూ.43 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభం శంకుస్థాపన పనులు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల గిరిజన ప్రజల సంక్షేమం కోసం ఇటీవలే ఇందిరా సౌర గిరి వికాసం పథకాన్ని తీసుకురావడం ద్వారా అచ్చంపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయిందన్నారు.. నియోజకవర్గానికి అదనంగా మరో 300 ట్రాన్స్ఫార్మర్లు కావాలని, అచ్చంపేట నియోజకవర్గానికి మరో 1000 ఇందిరమ్మ ఇండ్లను అందించాలని ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, గ్రంథాలయ చైర్మన్ రవీందర్, చైర్మన్, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలో ఐకేపీ గ్రామా సంఘాల ద్వారా నాలుగు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులోభాగంగా లంబాడిపెల్లి 8350 క్వింటళ్లు, ముత్యంపేట్ 10550 క్వింటళ్లు, రామన్నపేట్ 16532.80 క్వింటళ్లు, తాటిపెల్లి 13106.80 క్వింటళ్లు.. మొత్తం 48539.60 క్వింటళ్లను 863 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి కేటాయించిన మిల్ లకు తరలించడం జరిగింది. 11.26 కోట్ల లక్షల విలువ గల ధాన్యాన్ని 863 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు. నెల రోజులలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు సక్రమంగా చేయడానికి సహకరించిన జిల్లా అధికారులకు, మండల తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి, సిబ్బంది, సెంటర్ ఇంచార్జిలు, సీసీలు గ్రామా సంఘాల మార్కెటింగ్ కమిటీ సభ్యులు సంబందిత వీఓఏలకు రైతులకు పత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడిశంకర్ మండలంలోని మెట్పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీసేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీసేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# సరస్వతి.. సదా స్మరామి

**కలంజ్యోతి, జయశంకర్ భూపాలపల్లి :**

సరస్వతీ పుష్కరాలు దిగ్విజయంగా ముగిశాయి. సోమవారం చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ మహాకార్యాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పుష్కరాల నిర్వహణ ఒక సవాలుగా స్వీకరించామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసిన యంత్రాంగాన్ని అభినందించారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని, ఇది ఒక రికార్డు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. సుమారు రూ.40 కోట్ల నిధులతో పుష్కరాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వర్షం అంతరాయం కలిగించినప్పటికీ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ పుష్కరాలు చరిత్రలో నిలిచిపోతాయని.. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతీ నదుల సంగమ ప్రదేశంలో మొట్టమొదటిసారిగా ఈ పుష్కరాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు.



## పుణ్యస్నానాలు ఆచరించిన గవర్నర్..

సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్ లో కాళేశ్వరం చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారికి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సరస్వతీ వీఐపీ ఘాట్‌కు చేరుకుని నదిలో సతీసమేతంగా గవర్నర్ పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడి నుంచి నదిఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహం వద్ద పూజలు చేశారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారి అభిషేకం, విశేష పూజల్లోనూ పాల్గొన్నారు.







Cinema కలంజ్యోతి
మంగళవారం 27.05.2025



# ఎంత దూరమైనా వెళ్తా..

హీరోయిన్ కీర్తి సురేష్ 'మహానటి' చిత్రంతో అమ్మడు తన పాపులారిటీని పెంచుకున్నది. తన నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేయడంతో పాటు వరుస అవకాశాలతో బిజీ అయిపోయింది. తెలుగు, తమిళ స్టార్ హీరోలతో చేసిన ఈ భామ పలు హిట్స్ తన ఖాతాలో వేసుకున్నది. లేడీ ఓరియెంటెడ్ మూవీస్ కూడా చేసి ప్రేక్షకులను అలరించింది. అయితే ఇన్నాళ్లు బోల్డ్ సీన్స్ లో అంతగా నటించిన కీర్తి ఈసారి మాత్రం రూట్ మార్చిందట. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ ప్రతి భాషకు సమాన ప్రాధాన్యత ఇవ్వడానికే ప్రయత్నిస్తున్నాను. బహుళ భాషల్లో పని చేయడంతో సవాళ్లతో కూడుకున్నప్పటికీ ఈ క్షణాలను మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తున్నా. అంతేకాకుండా ఇది నా నటనా పరిధిని విస్తరించేందుకు సహాయపడుతుంది. ఒకప్పుడు వరుస అవకాశాలు వస్తున్నప్పటికీ.. కొన్ని విషయాల్లో ముందు వెనుక ఆలోచించేదాన్ని. కానీ కెరీర్ కోసం నా అభిమానుల కోసం ఎంత దూరం అయినా వెళ్లాలని నిర్ణయించుకున్నాను. పలు ప్రయత్నాలు చేస్తూనే ఉంటాను. త్వరలో మరో రెండు తెలుగు చిత్రాలు, ఒక మలయాళ, ఒక తమిళ మూవీ కూడా చేస్తున్నాను" అని తెలిపింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

